


EVENING EDITION
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
4 PM
www.suryaa.com
మంగళవారం
07-10-2025
పేజీలు: 02

# మంత్రి పొన్నంపై పార్టీ అధిష్ఠానానికి అడ్లూరి లక్ష్మణ్ ఫిర్యాదు



సహచర మంత్రిని ఉద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతున్నాయి. మినిస్టర్లు పొన్నం, వివేక్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుందని, ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలంటూ వ్యాఖ్యానించారు. తాను పక్కనే కూర్చుంటే లేచి వెళ్లిపోవడమేంటని, సహచర మంత్రిని ఆ మాట అంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్‌ను నిలదీశారు. మాదగిలు అంటే అంత చిన్న చూపా అని ప్రశ్నించారు. అంతటితో ఆగని మంత్రి లక్ష్మణ్.. పొన్నం తీరుపై పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు. త్వరలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఖర్గేను కలుస్తానని స్పష్టం చేశారు. రేపటిలోగా పొన్నం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు వివాదం ముదురుతుండటంతో పీసీసీ రంగంలోకి దిగింది. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌తో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. విభేదాలను పక్కనపెట్టి కలిసి పనిచేస్తారని ఆశిస్తున్నానని చెప్పారు. అదేవిధంగా ఇరురు మంత్రులతో సమావేశం కావాలని పీసీస నిర్ణయించింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు రావాలని సమాచారం అందించింది. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబుకు పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ఫోన్ చేశారు. ఇద్దరితో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు.

దళితులంటే అంత చిన్న చూపా?..

కాంగ్రెస్ మంత్రుల మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. తనను ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సంచలన ఆరోపణలు చేశారు. జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుందని, ఇప్పటికైనా తన తీరు మార్చుకోకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలంటూ వ్యాఖ్యానించారు. తాను పక్కనే కూర్చుంటే లేచి వెళ్లిపోవడమేంటని, సహచర మంత్రిని ఆ మాట అంటే చూస్తూ ఉంటావా అని మంత్రి వివేక్‌ను నిలదీశారు. మాదగిలు అంటే అంత చిన్న చూపా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి అడ్లూరి వీడియోను విడదల చేశారు. 'నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. పొన్నం ప్రభాకర్ మాదిరిగా నాకు అహంకారంగా మాట్లాడటం రాదు. నా వద్ద డబ్బులు లేవు. పొన్నం ఆయన తప్పు తెలుసుకుంటాడు అని అనుకున్నాను. నేను కాంగ్రెస్ జెండా నమ్ముకున్న వాడిని. మంత్రిగా మూడు నెలల పొగ్రెస్ చూసుకోండి. నేను మాదిగను కాబట్టి నాకు మంత్రి పదవి వచ్చింది. పొన్నం మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలి. నేను మంత్రి కావడం, మా సామజిక వర్గంలో పుట్టడం తప్పా?. నేను త్వరలోనే కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ని కలుస్తా. నేను పక్కన కూర్చుంటే వివేక్ లేచి వెళ్లిపోతున్నాడు. నేను పక్కన ఉంటే వివేక్ ఓర్చుకోవడం లేదు. ఇది ఎంత వరకు కరెక్ట్' అంటూ ప్రశ్నలు సంధించారు. దళితులు అంటే చిన్న చూపా? అని ప్రశ్నించారు. దీంతో, కాంగ్రెస్ పార్టీలో ఆయన వ్యాఖ్యలు తీవ్ర కలకలం సృష్టించాయి.

## కాజల్ హాట్ లుక్స్

కాజల్ అగర్వాల్ ఇండస్ట్రీకి వచ్చి రెండు దశాబ్దాలు దాటింది. 2004లో ఓ హిందీ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైంది కాజల్. ఆ తర్వాత మూడేళ్లు గ్యాప్ తీసుకొని 2007లో లక్ష్మి కళ్యాణం చిత్రంతో తెలుగు ఆడియన్స్‌ని పలకరించింది. ఆ తర్వాత చేసిన చందమామ సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. ఇక మగధీర చిత్రంతో కాజల్ కెరీర్ మారిపోయింది. అప్పటి నుంచి ఇటు తెలుగుతో సహా సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్ అయిపోయింది చందమామ.పెళ్లి తర్వాత కాజల్ అగర్వాల్ జోరు కాస్త తగ్గింది. ముఖ్యంగా స్టార్ హీరోల పక్కన కాజల్‌కి ఛాన్సులు తగ్గాయి. అయితే హీరోయిన్‌గా కాకుండా కీలకపాత్రల్లో కాజల్ కనిపిస్తుంది. భగవంత్ కేసరి, కన్నప్ప, సికందర్ ఇలా పలు చిత్రాల్లో కీ రోల్స్ చేసింది. ప్రస్తుతం కెరీర్‌తో పాటు ఫ్యామిలీకి కూడా ఇంపార్టెన్స్ ఇస్తుంది కాదల్. బిడ్డ పుట్టిన తర్వాత ఫ్యామిలీతో కలిసి వెకేషన్ అంటూ ఫుల్ చిల్ అవుతుంది. తాజాగా మాల్దీవుల్లో కాజల్ అగర్వాల్ ఎంజాయ్ చేస్తున్న ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోల్లో కాజల్ అందాలు చూసి చంద మామ ఈజ్ బ్యాక్ అం టూ కామెంట్లు పెడుతున్నారు.



## ప్రభుత్వాధినేతగా 25 ఏళ్ల సేవ.. అనుభూతులు పంచుకున్న ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ తన రాజకీయ జీవితంలో కీలక మైలురాయి అందుకున్నారు. ప్రభుత్వాధినేతగా ఆయన 25 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. ఓ ప్రభుత్వానికి అధినేత హోదాలో ఆయన 25 ఏళ్లుగా సేవలు అందిస్తున్నారు. అక్టోబర్ 7, 2025 నాటికి తన పరిపాలన 25 ఏళ్లకు చేరుకున్నట్లు ప్రధాని మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో పేర్కొన్నారు. ఇదే రోజున 2001లో గుజరాత్ సీఎంగా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. దేశ ప్రజల జీవితాలను బలోపేతం చేసేందుకు, దేశ ఉజ్వల ప్రగతి కోసం ఆ నాటి నుంచి శ్రమిస్తున్నట్లు చెప్పారు. చాలా విపత్కర పరిస్థితుల్లో ఉన్న గుజరాత్‌కు తనను సీఎంగా చేశారని, ఆ బాధ్యతలను తనకు పార్టీ అప్పగించినట్లు గుర్తు చేశారు. భారీ భూకంపం, సూపర్ సైక్లోన్, వరుస కరవులతో సతమతం అవుతున్న గుజరాత్‌ను తన చేతుల్లో పెట్టారన్నారు. ఇక 2014 లోక్‌సభ ఎన్నికల తర్వాత ప్రధానిగా దేశానికి సేవ చేస్తున్నట్లు మోదీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలిపారు. తన ట్వీట్స్‌లో వివిధ అనుభవాలను గుర్తు చేశారు.

## కట్నం వద్దన్నందుకు వరుడిపై కోపం.. పెళ్లి రద్దు చేసిన వధువు తండ్రి



ప్రజలు సాంప్రదాయ, ప్రాచీన ఆచారాలను వదిలి ముందుకు సాగుతుండగా, మరోవైపు కొందరు వాటిని అధిగమించలేకపోతున్నారు. వరకట్నం వంటి సాంఘిక దురాచారాలు ఇప్పటికీ సమాజంలో ప్రబలంగా ఉన్నాయి. కట్నం ఇవ్వలేదని పెళ్లి రద్దు చేసుకుంటున్న వారు ఎందరో ఉన్నారు. అయితే తాజాగా వెలుగులోకి వచ్చిన కేసు చాలా విచిత్రమైనది. కట్నం తీసుకోనని వరుడు చెప్పినందుకు కాబోయే మామగారికి కోపం వచ్చింది. పెళ్లి రద్దయిపోయింది. ఈ మొత్తం కథను రెడ్డిట్‌లో r/ThirtiesIndia అనే హ్యాండిల్ ద్వారా ఓ యూజర్ వివరించారు. తన కజిన్ పెళ్లి ఎందుకు క్యాన్సిల్ అయిందో తెలిపారు. 'నా కజిన్ మంచి ఆస్థిపరుడు. అతడి తల్లిదండ్రులకు రియల్ ఎస్టేట్, రెస్టారెంట్లు, పబ్బులు ఉన్నాయి. పూర్వీకుల ఆస్తి కూడా ఉంది. అతడు చూడడానికి అందంగా ఉంటాడు. అతడు పెద్దలు కుదిర్చిన వివాహానికి అంగీకరించాడు. అతడి తల్లిదండ్రులు బాగా చదువుకున్న, మంచి కుటుంబ విలువలు కలిగిన అమ్మాయిని చూసి పెళ్లి నిశ్చయించారు. చర్చల తర్వాత ఇరు కుటుంబాలు పెళ్లికి అంగీకరించాయి' అని పేర్కొన్నారు. అప్పుడు అమ్మాయి తండ్రి నా కజిన్‌ను కట్నం గురించి అడిగాడు. ఏమి కావాలో కోరుకోమన్నాడు. దానికి నా కజిన్ తనకు ఏదీ వద్దన్నాడు. అయితే వధువు తండ్రి రేంజ్ రోవర్ కారు లేదా డ్యూప్లెక్స్ ఫ్లాట్ లాంటి బహుమతి తీసుకోవాలని కోరాడు. అందుకు నా కజిన్ అంగీకరించలేదు.

## జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై మరోసారి దాడి.. పలువురు సైనికులు మృతి




పాకిస్థాన్‌లో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ మరోసారి రెచ్చిపోయింది. జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను లక్ష్యంగా చేసుకొని భీకర దాడికి పాల్పడింది. సింధ్-బలూచిస్థాన్ సరిహద్దుకు సమీపంలో గల సుల్తాన్‌కోట్ ప్రాంతంలో రైల్వే ట్రాక్‌పై ఐఈడీ బాంబులు అమర్చి పేల్చింది. అదే సమయంలో క్వెట్టా వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రమాదానికి గురైంది. ఆరు బోగీలు పట్టాలు తప్పాయి. ఈ ఘటనకు పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్ల బృందం బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ బాధ్యత వహించింది. ప్రమాద సమయంలో పాక్ ఆర్మీ సిబ్బంది రైలులో ప్రయాణిస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపింది. పేలుడు దాటికి అనేక మంది సైనికులు మరణించినట్లు పేర్కొంది. పలువురు గాయపడినట్లు వెల్లడించింది. బలూచిస్థాన్‌కు స్వాతంత్ర్యం వచ్చే వరకూ ఇలాంటి దాడులు కొనసాగుతాయని ఈ సందర్భంగా హెచ్చరించింది. మరోవైపు ఘటన సమాచారం అందుకున్న రెస్క్యూ టీమ్ హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టింది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించింది. ప్రస్తుతం అక్కడ సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారన్నదానిపై మాత్రం స్పష్టత లేదు. జాఫర్ ఎక్స్‌ప్రెస్‌పై దాడి జరగడం ఈ ఏడాది ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది మార్చిలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను పాక్‌లోని వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు హైజాక్ చేశారు. అందులోని వందలాది మందిని బందీలుగా చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వారిని రక్షించేందుకు వెళ్లిన పాక్ సైనికులను హతమార్చారు. అనంతరం పాక్ ఆర్మీ ఆపరేషన్ చేపట్టి బందీలను విడిచిపెట్టింది. ఆ తర్వాత జూన్‌లో మరోసారి ఈ రైలును లక్ష్యంగా చేసుకొని దాడి చేశారు. అంతేకాదు ఈ ప్రాంతంలో పాక్ ఆర్మీని లక్ష్యంగా చేసుకొని బలోచ్ గ్రూప్ వరుస దాడులకు పాల్పడుతోంది.

## కమల్ హాసన్‌పై అన్నామలై ఫైర్



ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం చీఫ్, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్‌పై బీజేపీ నేత అన్నామలై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో ప్రభుత్వానికి అనుకూలంగా మాట్లాడటంపై మండిపడ్డారు. కమల్ అధికార డీఎంకేకి అనుకూలంగా ఉన్నారని ఆరోపించారు. రాజ్యసభ సీటు కోసం తన ఆత్మగౌరవాన్ని అమ్ముకున్నారంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతనెల 27న కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్ నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో స్థానిక డీఎంకే నేతలతో కలిసి కమల్ కరూర్ వెళ్లారు. అక్కడ బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై, పోలీసులపై ఆయన ప్రశంసలు గుప్పించారు. 'ఈ ఘటన జరగడం బాధాకరం. ఇది పరిపాలన తప్పు కాదు. పోలీసులు తమ విధిని నిర్వర్తించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చాలా గౌరవంగా వ్యవహరించారు' అంటూ పేర్కొన్నారు. కమల్ వ్యాఖ్యలపై అన్నామలై తీవ్రంగా స్పందించారు.



## రూ.300 కోట్ల క్లబ్‌లో పవన్ కళ్యాణ్ ఓజీ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్లతో సునామీ సృష్టిస్తోంది. ఒకవైపు నుంచి బాక్సాఫీస్ వద్ద కాంతార నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న కూడా కలెక్షన్ల మాత్రం తగ్గట్లేదు. తాజా సమాచారం ప్రకారం 11 రోజుల్లో ఈ చిత్రం రూ.308 కోట్ల వసూళ్లను రాబట్టినట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ వసూళ్లతో, 2025లో అత్యధిక గ్రాస్ సాధించిన తెలుగు చిత్రంగా 'ఓజీ' సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఇంతకుముందు ఈ రికార్డు వెంకటేష్ నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం'(రూ.303 కోట్లు)సినిమా పేరిట ఉంది. అలాగే ఈ సినిమా పవన్ కళ్యాణ్ సినీ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది.

EVENING EDITION
మంగళవారం। 07 అక్టోబర్ 2025 4PM
www.suryaa.com
నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
EVENING EDITION 4PM

# శిల్పా శెట్టిని 4 గంటలపాటు విచారించిన పోలీసులు

ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేరకు మోసం కేసులో బాలీవుడ్ స్టార్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్‌కుంద్రా నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి శిల్పా శెట్టిని ముంబై పోలీసుల ఆర్థిక నేరాల విభాగం నిన్న విచారించింది. సోమవారం శిల్పా శెట్టి ఇంటికి వెళ్లిన అధికారులు.. దాదాపు నాలుగున్నర గంటలపాటూ ప్రశ్నించినట్లు తెలిసింది. బ్యాంకు లావాదేవీల గురించి ఆరా తీసినట్లు సమాచారం. విచారణ సందర్భంగా శిల్పా శెట్టి నుంచి కీలక విషయాలను రాబట్టినట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. విచారణ సందర్భంగా ముంబై పోలీసు ఆర్థిక నేరాల విభాగం శిల్పా శెట్టి వాంగ్మూలాన్ని కూడా నమోదు చేసినట్లు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు. విచారణ సందర్భంగా పలు పత్రాలను నటి అందజేసినట్లు పేర్కొన్నారు. మరోవైపు ఇదే కేసులో గతనెల రాజ్ కుంద్రాను పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. దాదాపు 5 గంటల పాటూ ఆయన్ని విచారించిన పోలీసులు.. ఆయన వాంగ్మూలాన్ని కూడా నమోదు చేశారు. శిల్పా శెట్టి దంపతులు రూ.60 కోట్ల మోసానికి పాల్పడినట్లు ముంబై వ్యాపారవేత్త దీపక్ కొఠారీ ఇటీవలే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తన కంపెనీ 2015 నుంచి 2023 వరకు రుణం, పెట్టుబడి రూపంలో రూ.60.4 కోట్లను ఈ దంపతులకు ఇచ్చిందని తెలిపారు. ఈ సొమ్మును వీరు తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. రాజేశ్ ఆర్య అనే వ్యక్తి ద్వారా తాను శిల్పా-రాజ్ దంపతులను కలిసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమయంలో వారు 'బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్' అనే హోమ్ షాపింగ్ కంపెనీలో డైరెక్టర్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులోని బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతం మూతపడింది. దీపక్ కొఠారీ ఫిర్యాదు ఆధారంగా ముంబై పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించి, మోసం, నమ్మకద్రోహం తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మోసం మొత్తం రూ. 10 కోట్లకు పైగా ఉండటంతో, కేసును జుహు పోలీస్ స్టేషన్ నుంచి ఆర్థిక నేరాల విభాగానికి (EOW) బదిలీ చేశారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉంది. కేసు




విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు శిల్పా దంపతులపై ఆర్థిక నేరాల విభాగం (EOW) అధికారులు ఇటీవలే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే.

# అనిఖా హాట్ లుక్స్

చిన్న వయసులోనే ఆమె ఫేక్ వీడియోలు, ఫోటోలను నెట్టింట వైరల్ చేశారు. ఇండస్ట్రీలో ఎదగాలనుకున్న ఆమె కోరికలను తొక్కేయాలని అనుకున్నారు. కానీ ఆమె వాటిని అధిగమించి ఇప్పుడు హీరోయిన్ గా బిజీ అయ్యింది. ఆమె మరెవరో కాదు చైల్డ్ ఆర్టిస్ట్ గా రాణించి.. ఇప్పుడు హీరోయిన్ గా దూసుకుపోతున్న అనిఖా సురేంద్రన్. ఈ చిన్నది అజిత్ సినిమాలతో చైల్డ్ ఆర్టిస్ట్ గా మంచి క్రేజ్ తెచ్చుకుంది.ఆతర్వాత హీరోయిన్ గా మారింది. ఈ ముద్దుగుమ్మ 16 ఏళ్లకే వీడియోలు, ఫోటోలు లీక్ అంటూ కొన్ని ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి. కానీ అవి ఫేక్ అని తేలిపోయింది. ఇక 18 ఏళ్ల వయసులో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తుంది. తెలుగులో ఈ అమ్మడు బుట్టబొమ్మ అనే సినిమా చేసింది. ఇప్పుడు ఈ చిన్నది తెలుగు, తమిళ్ లో బిజీ హీరోయిన్ గా మారిపోయింది. ఇటీవలే జాబిలమ్మ నీకు అంత కోపమా అనే సినిమాలో నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది.






## త్వరలోనే ఇండియాలో డిజిటల్ రూపీ

భారత్ త్వరలోనే సొంత డిజిటల్ కరెన్సీని లాంచ్ చేయబోతోందని యూనియన్ మినిస్టర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ పియూష్ గోయల్ ప్రకటించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదంతో ఈ డిజిటల్ కరెన్సీ అందుబాటులోకి రానుందట. దీన్ని సాధారణ ప్రజలు కూడా ట్రాన్సాక్షన్స్ కోసం వాడుకోవచ్చు. ఇదెలా పనిచేస్తుందంటే..భారత్ తీసుకురాబోయే డిజిటల్ కరెన్సీని 'డిజిటల్ రూపీ' అంటారు. కేంద్ర రిజర్వ్ బ్యాంక ఆఫ్ ఇండియా జారీ చేస్తుంది. ఇది ఫిజికల్ కరెన్సీతో సమానంగా వర్తిస్తుంది. ప్రస్తుతం ఉన్న క్రిప్టో అనే కరెన్సీలో చాలామంది భారతీయులు పెట్టుబడులు పెడుతున్నారు. అయితే క్రిప్టో అనేది అఫీషియల్ డిజిటల్ కరెన్సీ కాదు. కాబట్టి అందులో ఇన్వెస్ట్ చేయడం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది. అయితే డిజిటల్ రూపీ అలాంటిది కాదు. ఈ కరెన్సీతో ప్రపంచ వాణిజ్యం జరుపుతారు. భారత ఎకానమీని బట్టి దీని వాల్యూపెరగడం తగ్గడం ఉంటుంది. కాబట్టి డిజిటల్ కరెన్సీలో ఇన్వెస్ట్ చేయాలనుకునేవాళ్లు ఇకపై డిజిటల్ రూపీపైనే ఇన్వెస్ట్ చేయొచ్చు. ఇది కాకుండా మరే ఇతర క్రిప్టో కరెన్సీ ఉపయోగించినా లాభాల్లో 30శాతం పన్ను విధిస్తామని ఇప్పటికే ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇకపోతే డిజిటల్ కరెన్సీ లావాదేవీలకు చాలా ఈజీగా ఉంటుంది. బ్యాంకుల్లో జరిగే ఆన్ లైన్ ట్రాన్సాక్షన్స్ కంటే ఈ డిజిటల్ కరెన్సీ ట్రాన్సాక్షన్స్ చాలా వేగవంతంగా ఉంటాయి. ఇందులో కూడా పూర్తి ట్రాన్సపరెన్సీ, ట్రేసబులిటీ ఉంటుంది. అంటే పూర్తిగా ప్రభుత్వ నియంత్రణలో ఉంటుంది. క్రిప్టో మాదిరిగా సేఫ్టీ ఇష్యూ ఉండదు.



## పార్టీ మారితే పదవికి రాజీనామా చేయాలి

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్‌పై జరిగిన దాడి యత్నాన్ని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ఖండించారు. దాడికి ప్రయత్నం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇది ఛీఫ్ జస్టిస్‌కి సంబంధించిన అంశం కాదు, సమాజానికి, వ్యవస్థకి సంబంధించిన విషయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాప్రతినిధులు పార్టీ మారితే.. ఆ పార్టీ ద్వారా పొందిన పదవికి రాజీనామా చేయాలని వెంకయ్యనాయుడు తెలిపారు. రాజ్యాంగంలో 10వ షెడ్యూల్‌ని సవరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పార్టీ మారి మంత్రులు అవుతున్నారని ఆరోపించారు. చట్టానికి అతీతంగా ఎవరూ వ్యవహరించకూడదని సూచించారు. ప్రజలకి అందించే ఉచితాలు పరిధులు దాటుతున్నాయని వివరించారు. ప్రభుత్వాలు తాహతుకు మించి అప్పులు చేస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వాలు అప్పులు తెచ్చేటప్పుడు, ఎలా తీరుస్తారో ప్రణాళికలు అసెంబ్లీలో చర్చించాలని ఆయన కోరారు.

## అన్నాడీఎంకే వైపు విజయ్ చూపు..
# పొత్తుపై రహస్య మంతనాలు

కరూర్ తొక్కిసలాట ఘటనతో తీవ్రంగా నష్టపోయిన 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే).. నష్టనివారణ చర్యలకు దిగిందా?.. అధికార డీఎంకేను ఒంటరిగా అడ్డుకోవడం కష్ట సాధ్యంగా మారడంతో.. అన్నాడీఎంకేతో చేతులు కలిపేందుకు సిద్ధమైందా?.. ఆ పార్టీ అధినేత విజయ్ ఆదేశాల మేరకు క్రియాశీలక నేతలు.. అన్నాడీఎంకేతో మంతనాలు సాగిస్తున్నారా?.. అవుననే అంటున్నాయి అత్యంత విశ్వసనీయ రాజకీయ వర్గాలు. రెండేళ్ల క్రితం పార్టీని ప్రారంభించిన విజయ్.. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కదనోత్సాహంతో సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా వారానికి రెండురోజులు జిల్లా కేంద్రాల్లో బస్సు ప్రచారం చేపడుతున్నారు. అధికార డీఎంకేపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల కరూర్ ప్రచారం సందర్భంగా తొక్కిసలాట జరిగి.. 41 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటన నేపథ్యంలో పోలీసుల అరెస్టుకు భయపడి పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ సహా ప్రముఖులంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోవటంతో ఆ పార్టీ డైలమాలో పడిపోయింది. కరూర్ దుర్ఘటనపై డీఎంకే తీవ్రంగా స్పందించకపోయినా ఆ ఘటనకు బాధ్యులు ఆ పార్టీయేనన్నట్లుగా విజయ్ వేలెత్తి చూపుతున్నారు.

**కరూర్ బాధిత కుటుంబాలతో వీడియో కాల్‌లో మాట్లాడిన విజయ్**

గతనెల 27న కరూర్‌లో టీవీకే చీఫ్, ప్రముఖ నటుడు విజయ్




నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీ విషాదాన్ని మిగిల్చిన విషయం తెలిసిందే. తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఘటన జరిగిన పదిరోజులకు పైనే అయినా ఇప్పటికీ బాధిత కుటుంబాలను విజయ్ పరామర్శించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలతో విజయ్ వీడియో కాల్‌లో మాట్లాడారు. బాధితులను ఓదార్చి అండగా ఉంటామని హామీ ఇచ్చినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.కొన్ని ఇబ్బందుల కారణంగా కలవలేకపోతున్నానని.. త్వరలోనే కరూర్‌ను సందర్శిస్తానని చెప్పినట్లు తెలిసింది.

# త్వరలో తగ్గనున్న ఈవీల ధరలు

ఈ మధ్య కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాహనాలు కొనాలనుకునేవారు ఈవీల వైపు మొగ్గుచూపుతున్నారు. అయితే, పెట్రోల్, డీజిల్ వాహనాల కంటే ఈవీల ధర ఎక్కువ ఉంటుంది. ఈవీలు అంత ధర ఉండటానికి కారణం వాటి బ్యాటరీలే. ఈ బ్యాటరీల కారణంగా ఈవీ కొనుగోలుదారులపై అధిక భారం పడుతుంది.బ్యాటరీ ప్రాబ్లమ్ వస్తే అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తుంది. అధిక ధరలు, బ్యాటరీ మెయిన్‌టెనెన్స్‌ను దృష్టిలో పెట్టుకుని చాలా మంది ఈవీలు కొనడానికి తటపటాయిస్తున్నారు. అలాంటి వారికి రోడ్ ట్రాన్స్‌పోర్ట్, హైవేస్ మినిస్టర్ నితిన్ గడ్కరీ శుభవార్త చెప్పారు. త్వరలో ఈవీల ధరలు తగ్గనున్నాయని ప్రకటించారు. సోమవారం ఆయన ఎఫ్ఐసీసీఐ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ..నేను ఎలక్ట్రిక్ వాహనాలు లాంచ్ చేసినపుడు బ్యాటరీ ధర కిలోవాట్‌పర్ అవర్‌కు 150 డాలర్లు ఉండేది. ఇప్పుడు 55 డాలర్ల నుంచి 65 డాలర్ల




మధ్యలో ఉంది. రానున్న నాలుగు నుంచి ఆరు నెలల్లో ఎలక్ట్రిక్ స్కూటర్స్, కార్లు, బస్సుల ధరలు పెట్రోల్, డీజల్ వాహనాలతో సమానంగా ఉంటాయి. ట్రాక్టర్లు తయారు చేసే వారు.. వ్యవసాయ పరిశోధకులు క్లీన్ ఎనర్జీ పరికరాలపై పని చేయాలి. ఇథనాల్‌తో నడిచే ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, ఇంజిన్లు తయారు చేయాలి' అని చెప్పారు.



## పవన్ ఇంటి వద్ద హైడ్రామా ..
## భార్య కన్నీటి ఆవేదన, పోలీసులతో వాగ్వాదం

భోజ్‌పురి సినీ పరిశ్రమలో వివాదాస్పద వ్యక్తిగా పేరు తెచ్చుకున్న నటుడు, గాయకుడు పవన్ సింగ్ మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. ఈసారి వ్యక్తిగత జీవితం కారణంగా వార్తల్లో నిలిచారు. రెండో భార్య జ్యోతి సింగ్ తో ఇంటి వద్ద జరిగిన ఘర్షణ, పోలీసుల జోక్యంతో హైడ్రామా నెలకొంది. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. వివరాలలోకి వెళితే పవన్ సింగ్ రెండో భార్య జ్యోతి సింగ్, ఇటీవల లక్నోలోని ఆయన నివాసానికి వెళ్లి భర్తను కలవాలనుకున్నారు. అయితే తన అనుమతి లేకుండా ఇంట్లోకి వచ్చిందని చెబుతూ పవన్ సింగ్ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో లేడీ కానిస్టేబుళ్లు ఆమెను బయటకు తీసుకెళ్లారు.